


కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ: బలగలలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు


కాగజ్‌నగర్ : బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

బెజ్జూర్, నవంబర్ 5 : మరోసారి తనను సిర్పూర్ ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మండలంలోని మారుమూల గిరి గ్రా మాలను మరింత అభివృద్ధి చేస్తానని సిర్పూర్ బీఆర్ ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సోమిని గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆ యన మాట్లాడారు. అంతకుముందు గిరిజన గ్రామాల ప్రజలు కోనప్పకు ఘన స్వాగతం పలికారు. సోమిని గ్రామ పొలిమేర వద్ద కోనప్పకు మంగళహారుతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడారు. బెజ్జూర్ సోమిని రహదారిపై బీటి రోడ్డుతో పాటు రెండు ఒర్రెలపై వంతెన నిర్మాణాలు చేసి మారుమూల గ్రామా లైప సుస్మీర్, సోమిని, మొగవెళ్లి, గెర్రెగూడ, నాగెపల్లి తది తర గిరి గ్రామాలకు రవాణా సౌకార్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా గత పదేళ్లలో కేసిఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో సబ్బెండ వర్గాల అభివృద్ధి జరి గిందన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో బతుకుతున్నారన్నారు. మరోసారి తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రాణహిత నదిపై సోమిని-దేవళ్ల మర్రి రేవు వద్ద అంతరాష్ట్ర వంతెన నిర్మాణం చేపడుతామని స్పష్టం చేశారు. ప్రజలకోసం పని చేసేవారినే ఆదరించాలని కోరారు. అనంతరం జడ్పీటీసీ పంద్రం పుష్పలత, సోమిని సర్పంచ్ ఎలాది శారద, మొగ వెళ్లి సర్పంచ్ ఆలం మంగళ, మండల కేంద్రానికి చెందిన అమీ రుద్దీన్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన సుమారు 200 మంది కోనప్ప సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరగా వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. కారు గర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కోన ప్పను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు సిడం సకారాం, రైతుబంధు సమితి జిల్లా అధక్షుడు కొండ్ర జగ్గాగౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ డోకె వెంకన్న, నాయకులు కొడ్ప విశ్వేశ్వర్, అనిల్,


బెజ్జూర్ : సోమిని సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప

చంద్ర శేఖర్, సత్తయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, నవంబర్ 5: తెలంగాణ ప్రభుత్వం చేప ట్టిన అభివృద్ధి, అమలవుతున్నా సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఆశీర్వదించాలని సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోరారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణ వారసంతలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కర పత్రాలు అందిస్తూ ప్రచారం నిర్వహించారు. వారసంతలో కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మాజీ మున్సి పల్ చైర్మన్ దస్తగిర్‌తో కలిసి చిరు వ్యాపారులు, బడా వ్యాపారులు, కొనుగోలు దారుల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లా డుతూ, గతంలో ఏ ప్రభత్వం అమలు చేయాని విధంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఆయా పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని, అందుబాటులో ఉండి సేవ చేయాడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. వచ్చే ఎన్ని కల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాయమని, మరోసారి ఆశీర్వ దిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

**• బీఆర్ఎస్‌లో చేరికలు**

కాగజ్‌నగర్, నవంబర్ 5: కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గం, నజ్రుల్‌నగర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకు లు, కార్యకర్తలు పలువురు కోనప్ప నివాసంలో ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. వారిని ఎమ్మె ల్యే కోనప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ని అబద్దాలు ప్రచా రం చేసినా నియోజకవర్గం ప్రజలు నమ్మరని, రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. అంతకు ముందు నజ్రుల్‌నగర్ గ్రామానికి చెందిన కోనప్ప అభిమా ని వికాస్ మండల్ ఎమ్మెల్యే నామినేషన్ ఖర్చుల కోసం రూ. 1516లు అందించాడు. అదే గ్రామానికి చెం దిన అశోక్ మెస్త్రీ, బ్రోజన్ మెస్త్రీ, దిలీప్ మెస్త్రీలు నామినేషన్ ఖర్చుల కోసం ఎమ్మెల్యే కోనప్పకు రూ.5116 అందజే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**• గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 5 : కాగజ్‌నగర్ మండలంలోని బలగల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుకు గ్రామ స్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని గ్రామంలో ఎమ్మె ల్యే కోనేరు కోనప్ప చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. బలగలలో మన ఊరు మన బడి ద్వారా ప్రాథమిక పాఠ శాలకు భారీగా నిధులు కేటయిం చి ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దామన్నారు. రాబో యే ఎన్నికల్లో నిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ, సిర్పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కోనప్పకు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.


చింతలమానేపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**• గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి**

పెంచికల్ పేట్, నవంబర్ 5 : గిరిజన గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామా లైన జిల్లేడ, మొర్లి గూడ గ్రామాల్లో పలు గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలు, మళ్లీ గెలిస్తే చేపట్టే సంక్షేమంపై వివరించారు. కోనప్పను సిర్పూర్ నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో మహిళలు కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, సంజీవ్, ఈశ్వరీబాయి, మధునయ్య, సుధాకర్, చంద్రమౌళి, నాయకులు సముద్రాల రాజన్న,సదా శివ్, బండు, దయాకర్‌గౌడ్, శ్రీనివాస్, బాపురావు, బాపన్న, రాచకొండ రాజు, పుల్లూరి రామన్న, రాజేశ్వర్, ఇలియాస్, వెంకటాచలం, ఎస్కే బాబు, సత్యనారాయణ, భుజంగారావు, యువకులు అనిల్, మధుకర్, మోహిన్ ,రాజేశ్, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

**• పథకాలు అందించాం..ఆశీర్వదించండి**

దహెగాం,నవంబర్ 5: ప్రభుత్వం ప్రతి ఇంటికి ఏదోక రూపంలో సంక్షేమ పథకాలు అందించిందని మరోసారి ఆశీర్వదించి కోనేరు కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు కోరారు. మండ లంలోని మొట్లగూడ, రాంపూర్,దిగడ పంచాతీల్లో ఎమ్మెల్యే తనయుడు కోనేరు వంశీతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను ప్రజలు పూలదండతో స్వాగతం పలికారు. కాగా వారు ఇంటిం టా తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ కంబగొని సంతోశ్‌గౌడ్, వైస్ఎం పీపీ చౌదరి సురేశ్, సర్పంచ్ జిలేల్ల వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్ గడప గడపకూ ప్రచారం**

బెజ్జూర్, నవంబర్ 5 : మండలంలోని ముత్తంపేటలో ఆదివారం బీఆర్ ఎస్ నాయకుల గడప గడపకూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంతరావు ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో సిర్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప కారు గుర్తకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రా లను పంచుతూ ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదె శ్రీనివాస్, ఎంపీటీసీ ధోని సురేఖ, నాయకులు కారూజీ, శివరాం, రాజ్ కుమార్, గణేశ్, జైరాం తదితరులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం**

చింతలమానేపల్లి, నవంబర్ 5 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ ఎస్ నాయకులు ప్రచారం ముమ్మరంగా చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోన ప్పను గెలిపించాలని నాయకులు కరపత్రాలతో గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి చూసి మరింత అభివృద్ధి జరగా లంటే బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దహెగాం: మొట్లగూడలో మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీరామరావు, కోనేరు వంశీ


పెంచికల్ పేట్: మొర్లిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్, నాయకులు

## ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

సిర్పూర్(టీ), నవంబర్ 5 : మండలంలోని చీలపల్లి గ్రా మంలో ఆదివారం కుమ్రం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. చీలపల్లి సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**• ఆదివాసీ భవన్‌లో..**

కెరమెరి, నవంబర్ 5: మండలంలోని ఆదివాసీభవన్‌లో కుమ్రం భీం 83వ వర్ధంతిని ఆదివారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెందో ర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి ఆదివాసీ నాయకులతో కలిసి భీం విగ్ర హం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుమ్రం భీం పోరాటం అందరికి ఆదర్శ మని, ఆయన చేసిన పోరాటాని స్పూర్తిగా తీసుకుం టూ ప్రతి గ్రామంలో భీం వర్ధంతి వారోత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో నిజాం సైన్యం తో వీరోచితంగా పోరాటం చేసి, భూమి, నీరు, అడవులపై పూర్తి హక్కులు కల్పించాలని పోరాడిన గొప్ప యోధుడన్నారు. మావ నాటే మావరాజ్(మా గ్రామంలో మా పాలన) కావాలని నినా దించారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మం డలాధ్యక్షుడు కుమ్రం నాణేశ్వర్, ఆదివాసీ నాయకులు ఆత్రం చందన్‌షా, కుడ్మెత సోము, కుమ్రం భీంరావ్, పెందోర్ జల్పత్ రావు, పెందోర్ శ్రీనివాస్, కుర్సేంగా దందురావ్, మడవి రఘు నాథ్, కనక ప్రభాకర్, ఆత్రం రాము పాల్గొన్నారు


సిర్పూర్(టీ): చీలపల్లిలో కుమ్రం భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య


కెరమెరి: భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ మోతీరాం, నాయకులు